విజయదశమి ఉత్సవానికి ఆహ్వానం


ఎంపీ ఈటలకు ఆహ్వానపత్రం అందజేస్తున్న శ్రీనివాస్‌ముదిరాజ్

గౌతంనగర్: విజయదశమిని పురస్కరించుకుని అక్టోబర్ 2 గురువారం సాయంత్రం గౌతంనగర్ రైల్వేగేట్ సమీపంలో నిర్వహించనున్న రావణవధ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ నిర్వాహకులు శ్రీనివాస్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆదివారం ఆహ్వానపత్రం అందజేశారు. గత 12 ఏళ్లుగా మల్కాజిగిరి సర్కిల్‌లో ఎక్కడా లేని విధంగా పెద్దఎత్తున రావణవధ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఓపెన్ జిమ్ ప్రారంభం

బోడుప్పల్: సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితం కోసం కృషిచేద్దామని మాజీ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. 23వ డివిజన్ పరిధిలోని మల్లయ్యనగర్ కాలనీలో సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్‌జిమ్‌ను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పార్కులు, ఓపెన్‌జిమ్‌ల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం ప్రశాంతమైన జీవనం కొనసాగించేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

వైభవంగా వెంకన్న బ్రహ్మోత్సవాలు

గౌతంనగర్: డివిజన్ ఓల్డ్ మిర్జాలగూడలోని వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం ధ్వజారోహణం, అగ్నిప్రతిష్ఠ, ఉత్సవ స్వామి అభిషేకం, హోమం, డోలోత్సవం ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయ సేవ భక్త బృందం, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

మేడిపల్లి: పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 17వ డివిజన్, 5వ డివిజన్లను కలుపుతూ.. ఎస్ఎన్‌డీపీ నిధులతో కొనసాగుతున్న పోచమ్మకుంట సీసీరోడ్డు పనులను ఆదివారం హెచ్ఎండీఏ, మున్సిపల్ అధికారులతో కలిసి పీర్జాదీగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. పీర్జాదీగూడ కార్పొరేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

మహిళకు తప్పిన ప్రాణాపాయం

కుషాయిగూడ: చర్లపల్లి రైల్వేస్టేషన్‌లో ఓ మహిళ త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడింది. వివరాల ప్రకారం.. ఆదివారం చర్లపల్లి రైల్వేస్టేషన్‌కు వచ్చిన ఓ మహిళా ప్రయాణికురాలు 9వ నెంబర్ ఫ్లాట్‌ఫామ్‌పై నిల్చొని ఉంది. చర్లపల్లి నుంచి విశాఖపట్నం వెళ్తున్న రైలును ఆమె ఎక్కేందుకు ప్రయత్నించింది. అప్పటికే రైలు ఫ్లాట్‌ఫాం నుంచి బయలుదేరడంతో కదులుతున్న రైలును ఎక్కేందుకు సదరు మహిళ ప్రయత్నించింది. రైలు ఎక్కేందుకు ప్రయత్నిస్తూ.. రైలును పట్టుకోవడంతో ఆమెను కొంతదూరం ఈడ్చుకెళ్లింది. గమనించిన టీటీఈ సంతోష్ వెంటనే అప్రమత్తమై మహిళను రైలులోకి ఎక్కించారు. దీంతో ఆమెకు ప్రాణాపాయం తప్పి స్వల్పగాయాలతో బయటపడింది.


గాంధీపార్కులో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు


సాయినాథపురంలో కార్పొరేటర్ గున్నాల సునీత

మహా చండీ నమోస్తుతే !

ఉప్పల్, మల్కాజిగిరి జోన్ల పరిధిలో దేవీ శరన్నవరాత్రి వేడుకలు ఏడోరోజు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం మహా చండీ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. పలు ఆలయాలు, మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ల బృందం


మహాలక్ష్మి అలంకారంలో జ్ఞానసరస్వతీదేవి


కుషాయిగూడ వేంకటేశ్వర ఆలయంలో..


ద్వారకానగర్‌లో కొమురమ్మ అమ్మవారు


అన్నపూర్ణ అలంకారంలో ఉప్పల్ వాసవీ మాత


కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు


సాయినగర్‌లో కార్పొరేటర్ మేకల సునీత


సుభాష్‌నగర్‌లో కార్పొరేటర్ సబిత


ఓల్డ్ మల్లాపూర్‌లో కాంగ్రెస్ నేత ఎస్వీ కిట్టు


నెహ్రూనగర్‌లో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్


ప్రత్యేక పూజల్లో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి


అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి


సాయినగర్‌లో జరిగిన పూజల్లో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

గురుకుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మల్లాపూర్: గత 6 నెలలుగా పెండింగ్‌లో ఉన్న గురుకులాల డైట్ బిల్లులను వెంటనే విడుదల చేయించాలని మాజీమంత్రి హరీశ్‌రావుకు గురుకుల కాంట్రాక్టర్స్ జేఏసీ రాష్ట్ర కమిటీ సలహాదారులు నల్లా రాధాకృష్ణ, రాష్ట్ర కన్వీనర్ విజయ్‌కుమార్‌లు అందజేశారు. గత ప్రభుత్వం 2 నెలలకోసారి బిల్లులు విడుదల చేస్తే నేడు ఆరు నెలలు కూడా ఒక్క రూపాయి కుడా ఇవ్వకపోవడం భాధాకరమన్నారు. సుమారు రూ.వేయి కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. గురుకుల కాంట్రాక్టర్స్ జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు అశోక్‌బాబు, హరిబాబు, శేఖర్‌రెడ్డి, విష్ణు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


మాజీమంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం ఇస్తున్న గురుకుల కాంట్రాక్టర్లు, ఎమ్మెల్యే బండారి


నాచారం ఈఎస్ఐలో..

బతుకమ్మ సంబురం

మల్లాపూర్: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు నాచారం ఈఎస్ఐ ఆసుపత్రిలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మెడికల్ సూపరింటెండెండ్ డాక్టర్ రమేష్‌బాబు, ఆర్ఎంఓలు డాక్టర్ వీణారాణి, శ్వేత, యూనియన్ ఆఫీస్ సభ్యులు వేణుకుమార్, అరుణ, భాగ్య, అంజని, పీఎస్ శ్రీనివాస్, రమేష్, కుమార్, సంతోష్, రఘు తదితరులున్నారు.

భగత్‌సింగ్ జీవితం యువతకు స్ఫూర్తి

కుషాయిగూడ: హెచ్‌బీకాలనీలో భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యూత్ ప్రతినిధులు గుమ్మడి జంపాల్‌రెడ్డి, పూస రమేష్, రవీందర్‌రెడ్డి, చింటుయాదవ్, లింగనాయక్, శేఖర్, మహేష్, లోకేష్, బాలు, వంశీ తదితరులున్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో..

మల్కాజిగిరి: డీవైఎఫ్ఐ మల్కాజిగిరి ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 118 వ జయంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు బొబ్బర శ్రీనివాస్, రాజ్‌కుమార్, చైతన్య, మోహన్, సాయికుమార్, పరశురాం పాల్గొన్నారు.

రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల నూతన కార్యవర్గం

రామంతాపూర్: తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల రామంతాపూర్ విభాగం కార్యవర్గాన్ని ఆదివారం స్థానిక సీనియర్ సిటిజన్‌భవన్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కేదారేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా రాజమోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆదినారాయణ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా బంగారు నాయుడు, ట్రెజరర్‌గా రంగారావు, అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీనివాస్‌రెడ్డి, కార్యవర్గసభ్యులుగా డాక్టర్ నాగరాజు, పద్మారెడ్డి, సదానందగౌడ్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, లక్ష్మణ్, దాస్‌గౌడ్, రంగయ్య, మల్లేష్‌చారి, ప్రధాన సలహాదారుగా కపిలేశ్వర రావు ఎన్నికయ్యారు.

పార్టీలకతీతంగా రెడ్డి సంఘం సభ్యుల సమావేశం


సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, సంఘం సభ్యులు

అల్వాల్: మచ్చబొల్లారం తోట పెంటారెడ్డి గార్డెన్‌లో పార్టీలకు అతీతంగా రెడ్డి కుల సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. రెడ్డి సామాజిక వర్గం ఐక్యంగా ముందుకుసాగాలనే సంకల్పంతో సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటూ.. భవిష్యత్తులో సంఘం అభివృద్ధి దిశగా కృషి చేయాలన్నారు. మచ్చబొల్లారంలో రెడ్డి కులసంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. రెడ్డి సంఘం సభ్యులు గుమ్మడి ఆనంద్‌రెడ్డి, కొకుంట్ల శ్రీధర్‌రెడ్డి, తోట దశమంత్‌రెడ్డి, తోట రాజేందర్‌రెడ్డి, సాదా ఇంద్రసేనారెడ్డి, సామల సత్తిరెడ్డి, బొబ్బిలి మధుసూదన్‌రెడ్డి, మెట్టు రాజశేఖర్‌రెడ్డి, కొకుంట్ల వెంకట్‌రెడ్డి, తోట నరేందర్‌రెడ్డి, ముత్యంరెడ్డి, భూపాల్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తా


ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: మారుతీకాలనీ అభివృద్ధికి తన సంపూర్ణ తోడ్పాటును అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం జరిగిన చర్లపల్లి డివిజన్, మారుతీనగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని అభినందించారు. మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, నేమూరి మహేష్‌గౌడ్, అధ్యక్షుడు శ్యామల బిక్షపతి వంశరాజ్, ప్రధాన కార్యదర్శి మల్లేష్‌గౌడ్, కోశాధికారి తాళ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సుధాకర్, రమణ, నవీన్‌బాబు, శ్రీకాంత్‌రెడ్డి, శోభన్‌చారి, పుండరీకం, నవీన్‌నాయక్, జగదీష్‌గుప్తా తదితరులున్నారు.

అలరించిన దాండియా నృత్యం

రామంతాపూర్: స్థానిక పూర్ణంలో గుజరాతి, మార్వాడీ సమాజ్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రుల సందర్భంగా ఆదివారం సాయంత్రం దాండియా నృత్యాలు ఆకట్టుకున్నాయి. మహిళలు, పురుషులు, చిన్నారులు కలిసి ఆనందంగా గడిపారు. గత 35 ఏళ్లుగా దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా దాండియా నృత్యాలు నిర్వహిస్తున్నామన్నారు. దాండియా నత్యాలను మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్. ప్రభాకర్, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్న తదితరులు పాల్గొన్నారు.



గ్రూప్ -2లో లా ఆఫీసర్‌గా రణదేవ్



కుషాయిగూడ: కుషాయిగూడకు చెందిన ఎంపల్లి క్రాంతి రణదేవ్ గ్రూప్-2 ఉద్యోగం సాధించాడు. ఆదివారం టీజీపీఎస్సీ వెల్లడించిన ఫలితాల్లో ఆయన లా ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. సెక్రటేరియట్ లా డిపార్ట్‌మెంట్‌లో ఆయన విధుల్లో చేరనున్నారు. ప్రస్తుతం ఆయన కమర్షియల్ ట్యాక్స్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. విధులు నిర్వహిస్తూనే గ్రూప్-2కు ప్రయత్నించి ఉద్యోగం సాధించాడు. రణదేవ్ లా ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించడంపై తల్లిదండ్రులు ఎంపల్లి పద్మారెడ్డి, వరలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు.

బీసీలు అన్ని రంగాల్లో ఎదగాలి

బోడుప్పల్: బీసీలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు కృషి చేయాలని అంబేడ్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. బోడుప్పల్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఆదివారం ఆయన 345 జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం శుభపరిణామమన్నారు. గత 60 ఏళ్లుగా బీసీలు తమ హక్కులు, రాజకీయ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నారన్నారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి వారి కలను సాకారం చేశారన్నారు. ఆర్థిక, సామాజిక రంగాల్లో రాణించేందుకు బీసీలు కృషి చేయాలన్నారు. రాపోలు శ్రీరాములు, కామగల్ల బాబు, యాకయ్య, బండారి సాయి, చిల్ల అంజయ్య, యేసురాజు, రాకేష్, స్వామి, ప్రవీణ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవం


చిలుకానగర్, మల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణంలో..


హెచ్‌బీకాలనీలో..

ఉప్పల్: సమాజ నిర్మాణంలో ఆర్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తోందని చినబోయిన బలరాం, శివకోటి అన్నారు. ఆదివారం చిలుకానగర్, మల్లికార్జునస్వామి దేవాలయంలో జరిగిన విజయదశమి ఉత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వయం సేవకుల పూర్తి గణవేష్‌తో ప్రాంగణమంతా కళకళలాడింది.

రామంతాపూర్ : బాలకృష్ణనగర్‌లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విభాగ్ కో- ఆర్డినేటర్ పురుషోత్తం జీ మాట్లాడుతూ.. హిందూ ధర్మాన్ని నాశనం చేయడానికి ఎందరో విదేశీయులు కుట్రచేసి దాడిచేసినా.. ఫలితం లేదని హిందూ ధర్మం పవిత్ర గంగానది లాంటిదని అది నిరంతరం ప్రవహిస్తూనే ఉంటుందన్నారు. దేశంలోని హిందువులంతా సంఘటితంగా ఉండి దేశద్రోహులను గుర్తించి దేశాన్ని కాపాడే బాధ్యత తీసుకోవాలన్నారు. రిటైర్డ్ ఇండియా ఆర్మీ జవాన్ పంజా యాదగిరి పాల్గొన్నారు.

కుషాయిగూడ: ఆర్ఎస్ఎస్ ఏర్పడి వందేళ్లు పూర్తయిన సందర్భంగా హెచ్‌బీకాలనీ, రాజీవ్‌నగర్‌లో శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాకాల ఎల్లయ్య, రాక సుధాకర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. డివిజన్ పార్టీ అధ్యక్షుడు రాంప్రదీప్, అంజిరెడ్డి, రాజేష్, రవీందర్, గోపాల్‌చారి పాల్గొన్నారు.

అల్వాల్: వెంకటాపురంలోని రామచంద్రయ్య కాలనీ పార్కులో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. 1925లో డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ స్థాపించారని, ఈరోజు దేశవ్యాప్తంగా విదేశాల్లో విస్తరించిందన్నారు. సామాజిక సామరస్యత, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ, పౌర నియమాలు, కుటుంబ ప్రబోధన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఇందిరారెడ్డి, ఆర్ఎస్ఎస్ ప్రచారక్ ఓంప్రకాష్, బస్తీ ప్రముఖ్ రామకృష్ణారావు, రామకృష్ణారెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.